# లోక విద్యా ప్రపంచం

పక్షపత్రిక

సంపుటి-1, సంచిక-3 మార్చి - 2013 సంపాదకుడు & ప్రచురణ కర్త : టి. నారాయణ రావు వెల. రూ. 2


## నిర్వాసితులులేని లోకవిద్య ఆధారిత అభివృద్ధి నమూనా

ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య “ప్రజలు వారి గ్రామాలనుండి, నివాసాల నుండి, భూముల నుండి, జీవనాధారమైన పనుల నుండి, వృత్తుల నుండి తొలగించ బడుతుండటం” ఈ అభివృద్ధి వల్ల ఈ క్రింది సమూహాలు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.

స్థానిక పరిశ్రమలు, వ్యాపారాల్లో ఆధునీకరణ ఫలితంగా కుటీర పరిశ్రమలు దెబ్బతిని చిన్న వృత్తుల వారు ఉపాధి కోల్పోతున్నారు. నిర్వాసితులైన ప్రజలు దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాల్లోకి వస్తున్నారు. పెట్టుబడిదారులకు మద్దతుగా పోలీసులు, అధికార యంత్రాంగం అణచివేతకు గురి చేస్తోంది. ఈనాటి అభివృద్ధి క్రమంలో ఉపాధి కోల్పోయి నిర్వాసితులవడం సహజమని, అభివృద్ధి జరగాలంటే ఇది అనివార్యమని రాజకీయ పార్టీలు అంగీకరిస్తున్నాయి. మేధావి వర్గం కూడా ‘ఈ అభివృద్ధి క్రమం’లోనే తమ భవిష్యత్ ఉందని భావిస్తోంది.

వనరులను, మార్కెట్‌లని కొద్దిమంది ఆధీనంలోకి వెళ్ళి ప్రజలను తమ పారంపర్య విద్య, వృత్తులనుండి తొలగిస్తూ విశాల ప్రజారాసులను చవక కూలీలుగా మార్చే ప్రక్రియ కొనసాగుతోంది.

అత్యధిక ప్రజలు తమ పారంపర్యం, జ్ఞానం, స్థానికంగా లభించే వనరులు, వారి మధ్య పరస్పర సంబంధాలు, రైతులు, చేతివృత్తి దారులు, ఆదివాసీలు, చిన్న తరహా వ్యాపారులు ప్రధాన జీవన విధానంగా వుంది. ఈ కమ్యూనిటీల ప్రజలు స్థానిక వనరులను పరిరక్షించడం వారి బాధ్యతగా భావిస్తారు. ఆయా వృత్తుల నుండి వీరిని నిరాశ్రయులుగా చేసి వారి ఉపాధి అవకాశాలను దెబ్బతీసి నిర్వాసితులుగా మారుస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడే ప్రజల మధ్య లోకవిద్యాధరులను ఐక్యంచేసే అవకాశం ఏర్పడింది. సామాజిక కార్యకర్తలు లోకవిద్యాధరులను దోపిడికి, అసమానతకు, పేదరికం మరియు పర్యావరణ వినాశనానికి వ్యతిరేకంగా ఐక్యంచేసి పోరాడాలి.

ఆదివాసులు గిరిజనులు, రైతులు, చేతివృత్తులవారు, తోపుడుబండ్లవారు, చిన్న చిన్న వ్యాపారులు, ఇతర పేద ప్రజలు వీరంతా ప్రకృతితో సహజీవనం సాగిస్తూ వారి పారంపర్య జ్ఞానాన్ని పరిపుష్టం చేసుకుంటూ తరతరాలుగా విలువలతో కూడిన జీవనాన్ని సాగిస్తున్నారు. దీనినే మనం లోకవిద్య అంటున్నాం.

లోకవిద్యతో జీవించే వీరిని నిర్వాసితులుగా మార్చేస్తున్నారు. అన్ని వర్గాలు నష్టపోతున్నాయి.

1. ఆదివాసీలు & గిరిజనులు : గనుల కోసం, విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమల కోసం బహుళార్థసాధక ప్రాజెక్టులకోసం, పెద్ద పరిశ్రమల కోసం, ప్రభుత్వ అడవులకోసం, బృహత్తర మరియు బహుళార్థసాధక నీటి ప్రాజెక్టుల కోసం
2. రైతులు & రైతు కూలీలు : విద్యుత్ పరిశ్రమలకోసం, జాతీయ రహదారుల కోసం, పట్టణీకరణ కోసం, పెద్ద పెద్ద గృహ సముదాయాల కోసం, పట్టణ వ్యర్థపదార్థాల కోసం, పర్యాటక మరియు వినోదం కోసం, వస్తు వినిమయ విధానాలలో భాగంగా ప్రత్యేక ఆర్థిక మండళ్లకోసం, విమానాశ్రయాలకోసం, వస్తు వినిమయ విధానాల భాగంగా ప్రత్యేక ఆర్థిక మండళ్లకోసం.
3. కళాకారులు & వృత్తికారులు : ప్రాపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ, విదేశీ కరణ, విదేశీ ఉత్పత్తులు, వస్తు వినిమయంలో గుత్తాధిపత్యం కోసం, లాభాపేక్షతో కూడిన ఉత్పత్తి వినిమయ విధానాల కోసం
4. చిన్న వ్యాపారులు & తోపుడు బండ్లవారు మరియు ఇతర పేద వర్గాలు : పట్టణీకరణ కోసం, ధనవంతులు మాత్రమే ప్రవేశించ కలిగిన వ్యాపార రంగ నిర్మాణంతో సూపర్ మార్కెట్లు, గొలుసు మార్కెట్ల నిర్మాణం ద్వారా ప్రపంచంలో ఎక్కడి నుంచైనా తెచ్చి అతిచౌకగా అమ్మటంతో స్థానిక కొనుగోళ్లపై ఆధారపడిన చిన్నచిన్న వ్యాపారులు పూర్తిగా మాయమైపోతారు.

వస్తూత్పత్తి వినిమయం - అతి చౌకగా ఎక్కడైనా ఉత్పత్తి చేసే ప్రపంచ మార్కెట్టును హస్తగతం చేసుకొనే అంతర్జాతీయ వస్తు వినిమయ విధానాలు అమలు జరపటం ద్వారా తమ ప్రాంతం నుంచి నిర్వాసితులుగా మారినవారు చివరకు అయ్యేది రోజువారీ చౌక వేతన కార్మిక వర్గంగా.

1. రైతులు, వృత్తి కళాకారులు, ఆదివాసీలు, గిరిజనులు, చిన్న వ్యాపారులు వారి ప్రాంతాన్ని వదిలి కొత్తచోట వారి జ్ఞానం పనికిరాక ఫ్యాక్టరీలలో, సూపర్ మార్కెట్లలో, పెద్ద ఆసుపత్రులలో ఇతర వ్యాపార సంస్థలలో శారీరక శ్రమ చేసే రోజువారీ వేతన సేవకులుగా మారాల్సి ఉంటుంది.
2. ఇంటి పెద్ద వారికిచ్చిన పరిహారం ఉన్నంత సేపూ ఇంటి ఖర్చు భరించ కలిగినా నెమ్మదిగా ఇంట్లోని ఆడవారు, పిల్లలతో సహా అందరూ రోజువారీ వేతన కార్మికులుగా మారిపోవాల్సి ఉంటుంది.
3. వారి వారి సామాజిక హోదాలు కోల్పోయిన ఈ వర్గాలు చివరికి అంతులేని దారిద్ర్యంతో ఆత్మగౌరవాన్ని కోల్పోయి కనీస వేతన కార్మిక వర్గంగా మారిపోవాల్సి ఉంటుంది.

మహిళాలోకాన్ని ఏ విధంగా కించపరుస్తుంది?

1. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగంలో చేతివృత్తుల రంగంలో పనిచేసే స్త్రీలు, రోజువారి వేతనాలకోసం కొత్తచోట కొరగాని లోకవిద్యను వదిలి అగౌరవప్రదమైన పనులు చేయాల్సి ఉంటుంది.
2. తరతరాల నుండి గ్రహించినవారి జ్ఞానం ఎందుకూ కొరగాక కొత్త తరానికి ఏమీ నేర్పలేక ఉన్న పనిలో నేర్పురాక, జ్ఞాన విహీనులుగా మిగిలిపోతారు.
3. వారు శారీరక శ్రమపై కనీస రోజువారీ వేతనాలపై కనిష్ట సంపాదనతో బతకాల్సి ఉంటుంది.
4. వారు గౌరవరహిత, అభద్రతా పరిసరాలలో అత్యంత దయనీయస్థితిలో - చిన్నఉత్పత్తి సంస్థలలోని నికృష్ట వేతనంతో, - నిర్మాణ రంగంలో దినసరి కూలీలుగా - ఇళ్ళలో పాచి పనులు చేసేవారి లాగా మారాల్సి ఉంటుంది.

జ్ఞానం మరియు సాంస్కృతిక నష్టాలు :

1. స్థానభ్రంశం మన జీవిత మూలాల్నే నరికేస్తుంది.
2. నిర్వాసితులు మూలాల్ని మరచిన స్థానికత్వం లేని చివరికి ఏమీ లేని పౌరులుగా పేరుకే మిగుల్తారు.
3. నిర్వాసితులు వారిలో లోకవిద్యను, పారంపర్య విలువల్ని చివరికి సర్వాన్ని పోగొట్టుకున్న వారిగా మిగుల్తారు.
4. వారికి సాంఘిక భద్రత కోల్పోవటంతోపాటు వీరి సాంస్కృతిక జీవితం అతలాకుతలమైపోతుంది.
5. వారి నిర్మాణాత్మక ఆలోచనలు కొత్తచోట పనికిరాకుండా పోతాయి.
6. ఆఖరికి అన్ని మానవ విలువలూ కోల్పోయి యాంత్రిక జీవనాన్ని గడపాల్సి ఉంటుంది.

స్థానిక సమాజాలలో వ్యతిరేక ఫలితాలు :

నిర్వాసితులైన ప్రజలు ఉపాధి కోల్పోవడమే గాక జీవితాన్ని కోల్పోతున్నారు. అంతేగాక స్థానిక ప్రజల సమూహం, ఆ ప్రాంతంలో వ్యవసాయం చేతివృత్తులు,వాణిజ్యం ధ్వంసమౌతోంది.

- బయటి వారు ఈ ప్రాంతంలో ప్రవేశించడం
- కొత్త సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, పాలనా సంబంధాలు ఏర్పడడం
- కొత్త మార్కెట్లలో బయటవారు అభివృద్ధి అవడం, స్థానికులు కేవలం శారీరక శ్రమచేసే వారుగా తయారు చేయబడు తున్నారు.
- కొత్త ప్రాధాన్యతలు ఏర్పడడం
- ఈ కొత్త ఏర్పాటులో కొద్దిమంది మాత్రమే పాతవారికి స్థానం దొరుకుతోంది. ఎక్కువమంది బాధితులుగా వున్నారు. కావున మొత్తం స్థానిక సమూహంకు నష్టపరిహారం పొందేహక్కు వుంటుంది. ఆర్థికంగా, స్థానిక వనరులు, మార్కెట్లలో వారి ఉత్పత్తులు, వారి జీవనాన్ని వారి పారంపర్య లోకవిద్య ద్వారా కొనసాగించడం.

పర్యావరణ కాలుష్యం :

ఖనిజాల వెలికితీత, విద్యుత్ ప్రాజెక్టులు, భారీ నీటి ప్రాజెక్టులు, భారీ పరిశ్రమలు, జాతీయ రహదారులు, ఆధునిక నివాస భవనాలు, పట్టణ వ్యర్థాల ద్వారా పర్యావరణ కాలుష్యం,

- అడవుల విధ్వంసం
- భూగర్భ జలాల లభ్యత తగ్గడం
- నీటి, గాలి కాలుష్యం, వనాలు, గడ్డి భూముల విధ్వంసం.
- ప్లాస్టిక్, ఫైబర్, కంప్యూటర్, కార్పోరేట్ ఆస్పత్రులు, రసాయనిక ఎరువుల, మందుల కంపెనీల కాలుష్యం కొత్త తరహా కాలుష్యాలు
- కొత్త రకాల జబ్బులు డెంగీ వ్యాప్తి

ధనికుల కొరకు నిర్మించిన నూతన ప్రపంచం :

ప్రపంచంలో ధనికులు తమ కొరకు విలాసవంతమైన నిర్మాణాలు తమ అవసరాలకు సృష్టించుకుంటారు.

- నివాస భవనాలు, అపార్ట్‌మెంట్స్, 24 గంటలు ఆగకుండా నీరు, విద్యుత్ సరఫరా, క్రీడా ప్రాంగణాలు, ఈత కొలనులు, రక్షణ వ్యవస్థ.

బహుళజాతి కంపెనీల ఉత్పత్తులు బూట్లు, బట్టలు, ఆహారం మరియు ఎలక్ట్రానిక్ వస్తువులు దొరికే మాల్స్.

- ఆధునిక రవాణా సాధనాలు, విమానాశ్రయాలు, రకరకాల కార్లు, 6లైన్ల రహదారులు, స్టార్ హొటళ్ళు, సినిమా హాళ్ళు, డిజిటల్ సంగీతం, సినిమాలు, కంప్యూటర్ ఆటలు, టూరిస్ట్ ప్యాకేజీలు, ప్రత్యేక క్రీడలు.
- భారీ వ్యయంతో కూడిన ఆస్పత్రులు, పెద్ద సంస్థలలో శిక్షణ కేంద్రాలు
- ప్రపంచంలో అన్ని ప్రాంతాలతో ఇంటర్నెట్ ప్రసారాలు, అధికార యంత్రాంగం, మార్కెట్, మీడియా, విద్యా, పరిశోధన మరియు వినోద సాధనాలు
- ప్రధాన వనరులైన జ్ఞానం, ఆర్థికం, భూమి, అడవులు, నీటి వనరులు, విద్యుత్, పంటలు మరియు పరిశ్రమలు.

దీన్ని ఎవరు ఎక్కడ వ్యతిరేకిస్తున్నారు.

ఒడిషా రాష్ట్రంలో రైతులు దక్షిణ కొరియావారి పోస్కో కంపెనీ విద్యుత్ సంస్థకు వ్యతిరేకంగానూ, పశ్చిమ బంగ్లా రైతులు నానో, సలీం కంపెనీలకు వ్యతిరేకంగానూ, ఛత్తీస్‌ఘడ్‌లో టాటా, మిట్టల్, జిందాల్, వేదాంత కంపెనీల ఇనుప ఖనిజ తవ్వకాలకు వ్యతిరేకంగా శ్రీకాకుళం జిల్లా సోంపేటలో కాకరాపల్లిలో విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు వ్యతిరేకంగా మధ్యప్రదేశ్ సింగ్రోలిలో అంబానీ, బిర్లా, జెపీ కంపెనీల విద్యుత్ మరియు ఖనిజాల సంస్థలకు వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్‌లో మహారాష్ట్రలలో ఆఖరికి అన్ని రాష్ట్రాలలోనూ రైతులు భూ సేకరణను వ్యతిరేకిస్తున్నారు.

ఫలితాలేంటి !

వివిధ పార్టీల స్థానిక నాయకత్వాలు స్థానిక ప్రజలతో కలిసి భూసేకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తోంటే, అన్ని పార్టీల జాతీయ నాయకత్వాలూ! కాంగ్రెస్, బిజెపీ, సిపిఐ, సిపిఎం, తెలుగుదేశంతో సహా అభివృద్ధికి భూసేకరణ అవసరం అని చెపుతున్నాయి. దీనికి ముఖ్య కారణం ఈ దేశ ప్రణాళిక సంఘం ప్రధాని నాయకత్వంలో జాతీయ స్థాయి ఉద్యోగుల, పోలీసుల, మిలటరీ సహాయంతో ఈ ఉద్యమాన్ని క్రూరంగా అణచివేస్తున్నారు. ప్రైవేటు పరిశ్రమలకు ఎర్ర తివాచీలు పరుస్తున్నారు. అన్నిచోట్ల ఉద్యమకారుల్ని పిట్టలా కాల్చేస్తున్నారు. దీంతోపాటు కొత్తతరంలో చదువుకున్న వారంతా ఈ అభివృద్ధినే కాంక్షిస్తున్నారు. భారతదేశంలో కేవలం ఐదు శాతం అత్యధిక వేతనాలు పొందే లేదా పొందాలని ఆశించే దానికోసం అర్రులు చాచే యువతకోసం తొంభై అయిదు శాతం ప్రజలు దుర్భర జీవితాన్ని అందుకోవటం అభివృద్ధి అవుతుందా? ఎట్టి పరిస్థితుల్లోనూ కాదు. అందుకే నేటి సమాజంలో ఈ వైరుధ్యాన్ని ఎలా పరిష్కరించాలని ఆలోచించాలి.

నష్టపరిహార రాజకీయాలు :

నిర్వాసితులు లేని అభివృద్ధి నమూనాని లోకవిద్య ఆకాంక్షిస్తుంది. కానీ నేడు ప్రభుత్వం పారిశ్రామిక వేత్తల కోసం పెద్ద పెట్టుబడిదారుల కోసం, అభివృద్ధికోసం భూసేకరణ అవసరమని పెద్దపెద్ద రిజర్వాయర్లు, ప్రత్యేక ఆర్థిక మండళ్ళు, దర్మల్ కేంద్రాలు, 4 లేదా 6 రోడ్ల రహదారుల ద్వారానే

# ఆంధ్రప్రదేశ్‌లో సహకార రంగ దుస్థితి - భవిష్యత్ కర్తవ్యాలు

స్వాతంత్ర్యానంతరం దేశంలో విస్తరించిన సహకార వ్యవస్థ రాజకీయ జోక్యంతో కొద్దిమంది చేతిలో చిక్కి రాజ్య నియంత్రణ ద్వారా బక్కచిక్కిపోయింది. గుజరాత్‌లో ఆనంద్ ప్రయోగం ఎక్కువ కాలం నిలబడగల్గింది. దీనికి ప్రధానకారణం అక్కడి రాజకీయ నాయకత్వం, కురియన్‌వంటి వృత్తి నిపుణుల సహకారంతో స్థానిక నాయకత్వం సమర్ధతతో పాల ఉత్పత్తి మార్కెటింగ్ విధానం రైతులకు నష్టం కాకుండా నిర్వహించడం, కురియన్ వంటి సమర్ధమయిన వృత్తి నిపుణులు, సాంకేతిక, నిర్వహణ బాధ్యతలను సమర్ధంగా నిర్వహించడం, వీరికి మద్దతుగా రైతులు దన్నుగా నిలబడడం ద్వారా దీర్ఘకాలం జయప్రదంగా ఆనంద్ దేశానికే గర్వించతగ్గ నమూనాగా నిలబడింది. బొంబాయి వంటి మహానగర ఆవిర్భావం, ఆనగరంలోని ప్రజల పాల అవసరం అనే అవకాశం వీరికి కలిసి రావడం అనుకూల అంశం. స్వాతంత్ర్యానికి పూర్వం కైరా సహకార సంఘానికి త్రిభువన్ దాస్ వంటి ప్రజామద్దతు గల నాయకుడు అధ్యక్షులుగా ఉండటం, బ్రిటిష్ కాలంనుండి రాజీలేని పోరాటం చేయడం, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు నిజాయితీగా పోరాడిన చరిత్ర ఉంది. దేశంలో కాంగ్రేస్‌కు ఎదురు లేని రోజుల్లో గుజరాత్‌లో త్రిభువన్‌దాస్ ప్రముఖ కాంగ్రెస్‌వాది. ఆప్రాంతం నుంచి మంత్రులను, పార్లమెంట్ సభ్యుల్ని పార్టీ నిర్ణయించేటప్పుడు ఈయన మాటకు ఎక్కువ విలువ వుండేది. ఏ రాజకీయ నాయకుడైనా రైతుల సహకార సంఘంలో వేలుపెట్టడానికి ప్రయత్నించారో, వేలుతోపాటు చేయిని కూడా పూర్తిగా తొలగించగల సత్తా సహకార సంఘం నాయకత్వానికి వుంది. అందుకే ప్రభుత్వంగానీ, రాజకీయ నాయకులు గానీ సహకార సంఘ కార్యకలాపాల్లో జోక్యం చేసుకునే ధైర్యం చేయలేదు. స్వాతంత్ర్యానంతరం గుజరాత్ నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు సర్ధార్ వల్లభాయ్ పటేల్, మొరార్జీ దేశాయిలు స్థానిక ప్రయోజనాలకు పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడం కూడా దీనికి దోహదపడింది.

దేశంలో మిగిలిన ప్రాంతాలలో ప్రజలలో సరయిన నాయకత్వం కొన్నిచోట్ల వున్నా వృత్తి నిపుణులు, రాజకీయ నాయకత్వ మద్దతు లోపించిన కారణంగా సహకార సంఘాలు ఉత్పత్తిని, మార్కెట్‌ను జోడించి రైతులకు అనుకూలంగా నిర్వహించడంలో విఫలం అవడం కూడా ఒక కారణం. రాష్ట్రప్రభుత్వాలు అనుకూలమైన విధానాలు అనుసరించినంత కాలం నిలబడ్డాయి. అనంతరం బ్యూరాక్రట్ అధికారులు, రాజకీయ నాయకులు సహకార వ్యవస్థలో అవినీతిని ప్రోత్సహించడం, అవినీతికి పాల్పడకుండా ప్రభుత్వం ఇచ్చే పథకాలను అమలు చేయలేని స్థితికి తెచ్చి సహకార పాలక వర్గాలను నిర్వీర్యం చేశారు. కమ్యూనిస్టులు, రైతుల ప్రతినిధులు నిజాయితీగా కృషిచేసిన కొన్నిచోట్ల కొంతకాలం నడిచినా, ప్రభుత్వంపై మార్కెట్ కొరకు ఆధారపడిన చోట్ల అన్ని రకాల అవినీతి చోటుచేసుకుంది. నిజాయితీ కల్గిన నాయకుల తర్వాత తరంవారు అవినీతికి వ్యతిరేకంగా పోరాడలేక పొయ్యారు. ఎక్కడైతే సహకార సంఘాలు మార్కెట్ కొరకు ప్రభుత్వంపై ఆధారపడకుండా, స్థానిక మార్కెట్‌పై ఆధారపడి, ఉత్పత్తి, మార్కెట్ జోడించి పనిచేస్తున్నారో (ఉదా : కృష్ణాజిల్లా) అక్కడ సహకార వ్యవస్థ లాభకరంగా లేకపోయినా, నష్టాలు లేకుండా నడుస్తోంది.

గత 2 సం॥రాలుగా వాయిదా పడుతున్న సహకార సంఘం ఎన్నికలు ఎట్టకేలకు నోటిఫికేషన్ వెలువడి 2949 సహకార సంఘాలకు (29 సంఘాలు తప్ప) 2 విడతలుగా ఎన్నికలు జరిగాయి. దీర్ఘకాల రుణాలు తీసుకునే వారే సభ్యులుగా ఉండాలనే నిబంధన కాకుండా సభ్యత్వం చెల్లించినవారు ఎవరైనా సభ్యులేనని, కౌలు రైతులకు కూడా ఓటుహక్కు కల్పిస్తామని చెప్పటంతో పాలక పార్టీ వారు బినామి పేర్లతో సభ్యత్వాలు చెల్లించి తమ వారిని అందలాలు ఎక్కించడానికి ప్రయత్నించారు. పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చుచేసి అక్రమపద్దతుల ద్వారా కాంగ్రెస్ మొదటి స్థానంలో తెలుగుదేశం, వై.యస్.ఆర్., కాంగ్రెస్ రెండవ, మూడవ స్థానాలలో నిలిచాయి.

డి.సి.సి.బిల అభ్యర్థులు నిర్ణయించడం, క్యాంపు రాజకీయాలు నడిపి తమ అనుయాయులను అందలం ఎక్కించడంలో అధికార పార్టీ అన్ని రకాల అవకతవకలకు పాల్పడి పదవులు చేజిక్కించుకుంది.

వ్యవసాయరంగంలో రైతులకు ఒకవైపు విద్యుత్‌కోతలు, విత్తనాలు, ఎరువులు సకాలంలో లభించకపోవడం, పెరుగుతున్న ధరలు, గిట్టుబాటు ధరలు పంట రుణాలు లభ్యత సమస్యలతో సతమతమవుతున్నారు. సహకార వ్యవస్థ ద్వారా ఇవ్వాల్సిన సహకారం ప్రభుత్వం ఇవ్వడం లేదు. చేనేత రంగంలో సొసైటీలు మాస్టర్ వీవర్స్ చేతిలో వుండి సహకార సంఘాలు నేత కార్మికులకు పని కల్పించని పరిస్థితి వుంది. పాలకపార్టీలతో సన్నిహితంగా వున్న వారు సహకార సంఘాల పేరుతో మాస్టర్ వీవర్లు లబ్దిపొందుతున్నారు.

చేనేత రంగంలో గత 20 సం॥రాలుగా ఎటువంటి పురోగతి లేదు. ప్రత్యేక పారిశ్రామిక కేంద్రాలు కింద చర్మాస్ లాంటి కంపెనీలు జెట్‌లూంలు ప్రవేశపెట్టి చవక కూలీలతో విదేశీ మార్కెట్ పేరుతో ప్రభుత్వం నుండి రాయితీలు పొంది స్వదేశీ మార్కెట్‌లో రెడీమెడ్ వస్త్రాలు మార్కెట్ చేయడంతో చేనేత రంగం దెబ్బతింటోంది. డీమార్ట్, స్పెన్సర్, వాల్‌మార్ట్ కంపెనీలు మన మార్కెట్లో ప్రవేశించడంతో రైతులు భారీగా నష్టపోతారని కొందరూ, కంపెనీ వ్యవసాయం వలన రైతులకు మేలు జరుగుతుందని కొంతమంది వాదిస్తున్నారు.

ఈ నేపథ్యంలో సహకార ఎన్నికల సందర్భంగా డబ్బు తీసుకొని ఓటర్లు ఓటువేయడం ఆశ్చర్యం కల్గిస్తున్నది. సహకార సంఘాలు రైతులకు ఏమీ మేలు చేయనప్పుడు, ఇలాంటి పనికిరాని సంఘాలకు ఇంత డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరమేంటి? దీని గూర్చి రైతులు సీరియస్‌గా ఆలోచించాల్సి వుంది. ఇప్పుడు డి.సి.సి.బిలు, నీటి సంఘాలకు, ఎన్నికలు ప్రకటించారు. మరల హొరాహొరి పోరాటం పాలకపార్టీలు తాము అధికారంలోకి రావడానికి, తమ ఆధిపత్యం, అదుపు గ్రామీణ సమాజంపై నిలుపుకునేందుకు ఈ వేదికలు కేంద్రంగా వున్నాయి.

సహకార సంఘాలలో రైతులకు సేవచేసి మంచిపేరు తెచ్చుకొని శాసన సభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా, గతంలో ఎన్నికయ్యేవారు. ఈనాడు సహకార వ్యవస్థను డబ్బుతో శాసించి అదుపులో పెట్టుకోవడం ద్వారా అందలం ఎక్కి కాంట్రాక్టర్లుగా, ఇసకమాపియా, ఎక్సైజ్ కాంట్రాక్టర్లుగా ఎదిగే పరిణామక్రమం వుంది.

పార్లమెంటరీ వ్యవస్థలో రాజ్యం వివిధ రంగాల ద్వారా సమాజంపై అదుపు చేస్తుంది. ఇది సాధ్యంకానపుడు సాయుధబలగాలను రంగంలోకి దింపుతుంది. స్వాతంత్ర్యానంతరం గ్రామీణ ప్రాంతాలలో దీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ, కాంగ్రేస్ పాలనలో ప్రత్యామ్నాయ శక్తులుగా ఆవిర్భవించిన కమ్యూనిస్టులు, అనంతరం తెలుగుదేశం, మాల మహానాడు, మాదిగదండోరా, నేటి తెలంగాణా రాష్ట్ర సమితి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా రైతుల పక్షం వహించారు.

1991 ఆర్థిక సంస్కరణల అమలు తర్వాత ప్రయివేటీకరణ విధానాలను అన్ని పార్టీలు సూత్రప్రాయంగా అంగీకరించి తాము అధికారంలో వున్న రాష్ట్రాలలో అమలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులకు మేలు చేసే విధానాన్ని ఏ పక్షం కూడా అమలుచేస్తామని గట్టిగా చెప్పలేకపోతోంది. తెలుగుదేశం పార్టీ తాము అధికారంలోకి వస్తే రైతుల రుణాలు వాయిదా వేస్తామని చెప్తోంది తప్ప, ఈనాడు రైతులు ఎదుర్కొంటున్న అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు, బ్యాంకు రుణాలు, మార్కెట్ సహకారం, గిట్టుబాటు రేట్లు గూర్చి ఎవరూ మాట్లాడడం లేదు. ఈ పరిస్థితిని చర్చించి పరిష్కార మార్గాలను ఏవిధంగా అధిగమించాలి అనేది నేటి రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య. దీనికి పరిష్కారమే లేదా అంటే వుంది. అయితే పార్లమెంటరీ పరిధిలో, ఈ వ్యవస్థ గిరిగీసిన చట్రంలో తిరిగితే సాధ్యంకాదు. ఏ పార్టీలో వున్నా రైతులందరూ ఏకమవ్వాలి. రైతు సమస్యలపై ఒకే గొంతుగా సహకార సంఘంగా సంఘటిత పడాలి.

సకాలంలో ఎరువులు, విత్తనాలు సరసమైన ధరలకు సరఫరా చేసి, రుణాలు ఇచ్చి, ప్రాసెసింగ్ చేసి మార్కెటింగ్ చేస్తే రైతులకు లాభం వుంటుంది. ఈ మొత్తం వ్యవహారం సహకార సంఘాలుగా రైతులు సమీకరించి రైతుల ఆధ్వర్యన జరిపితే రైతులకు మేలు జరిగే విధంగా మార్కెటింగ్ విధానాన్ని అమలుచేయాలి.

రైతులు సంఘటిత మయితే బేరమాడే శక్తి వుంటుంది. ఉత్పత్తి మార్కెట్ రైతులే చేయాలి. మార్కెట్‌లో ప్రభుత్వం, ప్రైవేట్ దళారుల వలన రైతులకు మేలు జరగదు. అయితే ఇటువంటి భవిష్యత్ దర్శనం వైపు రైతుల్ని కదిలించి చరిత్ర మలుపు తిప్పుతారో పార్లమెంటరీ మురికి గుంటలోనే చుట్టూ తిరుగుతారో, అనేది క్రియాశీల శక్తుల ముందున్న సవాల్.

సహకార సంఘం ఆధ్వర్యంలో ఉత్పత్తి, మార్కెటింగ్‌ని స్థానిక సంతలను పునరుద్ధరించి. గ్రామీణ సంతల ద్వారా అమ్మకాలు జరపాలి. గతకాలంలో వారాంతంలో జరిగే సంతలలోనే కొనుగోళ్ళు అమ్మకాలు జరిగేవి.

లోకవిద్య జనాందోళన సాధికార సంఘటన మధ్యప్రదేశలో ఇండోర్ ప్రాంతంలో 200 గ్రామాలలో విస్తృతంగా స్థానిక మార్కెట్ ఆవశ్యకత గూర్చి, ప్రచారంచేసి స్థానిక మార్కెట్‌లు ఏర్పరచించి, ప్రజలు ఆహార పదార్థాలు, తినుబండారాలు, అన్ని రకాల వస్తువులను గ్రామీణ సంతాలలో వచ్చి అమ్ముకోవడం, కొనుగోలు చేయడం ప్రారంభించారు.

దీనివలన దేశ వ్యాప్తంగా అన్నీ ప్రాంతాలలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మధ్యదళారీల జోక్యం లేకుండా రైతులు (సహకార సంఘం) వివిధ ప్రజా అనుకూల సంఘాలతో కలిసి స్థానిక మార్కెట్‌ని ఏర్పరచుకోవడం, మార్కెట్ పై బహుళజాతి, ప్రభుత్వ పెత్తనాన్ని వ్యతిరేకించడం, స్థానిక వస్తువులు తప్ప బయటి సరుకులపై నియంత్రణ అమలుచేయడం ద్వారా మన ఉపాధి, మార్కెట్ అవకాశాలు నిలబెట్టుకోగలుగుతాం. వ్యర్థపదార్థాలు, విదేశీ వస్తువులు కొనుగోలు చేయకుండా మన డబ్బు స్థానికంగా చెలామణి చేస్తేనే దేశానికి ఆదాయం వుంటుంది. ఈ రాజకీయ స్ఫూర్తితో స్థానిక మార్కెట్లపై అధికారం గ్రామసభలదే అనే స్ఫూర్తితో రాజకీయ ఉద్యమంగా ప్రజలందరిని కదిలించగలిగిన నాడే విదేశీ, బహుళజాతి కంపెనీల విస్తరణను అడ్డుకొని స్వదేశీ మార్కెట్‌ను అభివృద్ధి చేయగల్గుతాం.

**- కె.జె. రామారావు**

---

(మొదటి పేజీ తరువాత)

దేశాభివృద్ధి సాధ్యమని నమ్మించేదానిలో భాగంగా ఉద్యమ నాయకత్వంలో తమ దళారీలను వివిధ పద్ధతుల్లో ప్రవేశపెట్టడం చూస్తున్నాం. వీరు నిర్వాసితుల అభివృద్ధి కోసమే పాటు పడుతున్నామని మరింత రాయతీలను సాధించవచ్చని ముందు ఉద్యమాన్ని పక్కదోవపట్టిస్తారు. తరువాత దొంగలెక్కల ద్వారా వ్యక్తిగత లాభాలను, అధికారుల అండదండలతో సంపాదించుకుంటారు. దీనిని సంపూర్ణంగా వ్యతిరేకించే వారు దళారీల ప్రవేశానికి ముందే ప్రజల్ని జాగరూకుల్ని చేసి వారి ప్రవేశాన్ని నిరోధించాలి.

ఈ దళారీలకు వత్తాసుగా అధికారులు, పోలీసులు కిందిస్థాయిలో న్యాయవ్యవస్థ ఉపయోగపడతాయని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు. దీని పర్యవసానమే జీవించే హక్కును కాలరాసే నిర్ధాక్షిణ్య పోలీసు కాల్పులు, కంటి తుడుపు విచారణలతో పాటు నిస్వార్ధంతో పనిచేసే ఉద్యమకారుల్ని ఉగ్రవాదులుగా ముద్రవేసి జైళ్ళపాలు చేయటాలు. అసలు విషయం మర్చిపోయి కోర్టులచుట్టూ, జైళ్ళ చుట్టూ, ఉన్న జీవనాదారం పోగొట్టుకొన్న నిర్వాసితులు భరించలేని కోర్టు ఖర్చులతో మరింత దారిద్ర్యం వైపు నెట్టివేయబడుతున్నారు.

ఇచ్చిన నష్టపరిహారం ప్రస్తుతం పెద్దగా కన్పించినా పెరుగుతున్న ధరలతో కొద్దిరోజుల్లో ఆ డబ్బులు ఆవిరైపోతాయి. అందుకే దీనివల్ల ఎందుకు పనికిరాని వారిగా మరింత దారిద్ర్యం వైపుకు వృత్తి కారులు, రైతులు, గిరిజనులు మొ॥ వారందరూ నెట్టివేయబడుతున్నారు.

**జీవించే హక్కు అంటే ఏమిటి?**

ప్రకృతితో సహ జీవనం చేసే రైతులు, గిరిజనులు, భూమిని డబ్బు ఉత్పత్తి చేసే ముడి సరుకుగా గాక తమ జీవన విధానంతో ముడి వేసుకున్న ప్రకృతి ఆరాధకులు. ఈ భూసేకరణ వల్ల మానవులు, ప్రకృతి పూర్తిగా దోచుకోబడి అభివృద్ధి పేరుతో మానవ విలువలు లేని యాంత్రిక జన సమూహాలు దారిద్ర్యంలో జీవించడానికి మాత్రమే దోహదపడుతున్నాయి. అందుకే లోకవిద్య తమ జ్ఞానం ద్వారా ప్రకృతి, సమాజం, వ్యక్తులు, వారి జీవనధారంతో కలిగిన జీవించే హక్కునే కోల్పోతున్నారు.

లోకవిద్యతో మాత్రమే జీవించే హక్కు ప్రతీ మానవుడికి వుంది.

లోకవిద్య జీవన విధానంలో :

1. ప్రకృతి బీభత్సం వుండదు. ప్రకృతితో సహ జీవనం వుంటుంది.
2. లోక విద్యాధరుల జ్ఞానం పెరుగుతూ ఉన్నత జీవన విధానానికి దారితీస్తుంది
3. ఎవరికి జీవించే హక్కుపోదు. వారికి తెలిసిన విద్య ద్వారా మరింత గౌరవప్రదమైన జీవనంవైపు ఐచ్ఛికంగా ప్రయాణం చేస్తారు.
4. వారి జ్ఞానం నుండి మానవుణ్ణి తరిమివేసే అమానవీయ పద్ధతుల నుండి సమాజం మొత్తంగా పురోగమిస్తుంది.

వ్యక్తిగత ఆస్తుల పెంపుదలకు లోకవిద్య అభివృద్ధి నమూనాలో తావేలేదు.

అందుకే లోకవిద్య ప్రతి రైతుకు, వృత్తి కారుడికి, ఆది వాసులకి, మహిళలకు, చిరువ్యాపారులకు జన్మహక్కు.

ఈ హక్కును కాపాడుకోవాలంటే లోకవిద్యలో జీవించే ఈ వర్గాలతో పాటు మేధావులు, పట్టణవాసులు, రాజకీయ పార్టీలు, మానవత్వపు విలువలను ప్రేమించే ప్రతి ఒక్కరు భుజం భుజం కలిపి పోరాడితేనే సాధ్యమౌతుంది. దీనికోసం మా లోకవిద్య ప్రపంచం పత్రిక లోకవిద్య ద్వారా జీవించే హక్కును విస్తృతంగా ప్రచారం చేస్తుంది.

**- ప్రొ॥ బి. కృష్ణరాజులతో నారాయణరావు**

# భూతల్లి పండుగను విజయవంతం చేయండి!

గత నాలుగు సంవత్సరాలుగా మన ప్రాంతాన్ని, మన చిత్తడి నేలను కాపాడుకోవటానికి అలుపెరగని పోరాటం చేస్తున్నాం. ఈ పోరాటంలో మన మిత్రులు కొందరు వారి ప్రాణాలనే కోల్పోయారు. కొన్ని వందలమంది దెబ్బలు తిని ఆసుపత్రి పాలయ్యారు. ఇదంతా ఎందుకు? మనం, మన పిల్లలు, మన ముందు తరాలు ఆరోగ్యకరమైన వాతావరణంలో స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారంతో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఇంత శ్రమ పడుతున్నాం. కాని కేవలం కాలుష్యకరమైన పరిశ్రమలు మన ప్రాంతంలో పెట్టకుండా ఆపితే సరిపోదు. ఈ పరిశ్రమల ద్వారా తయారవుతున్న వస్తువులను వాడుతున్న మన జీవన విధానం కూడా మార్చుకోవాలి. అలాగని పూర్తిగా పూర్వపు జీవన విధానానికి పోవాలంటే మనకి ఇప్పుడు సాధ్యంకాదు. కొన్ని ఖచ్చితంగా అవసరమైన వస్తువులు వుంటాయి. కాని, అనేకమైన ఇతర విషయాల్లో మార్పు తప్పకుండా సాధ్యమే. ఈ విధంగా మన జీవన విధానాన్ని మార్చుకోలేక పోతే మన భవిష్యత్తే ప్రశ్నార్థకమవుతుంది.

భూమి మన తల్లి. కుల, మత, ప్రాంత, భేదాలు లేకుండా మనందరికి పుట్టిన దగ్గరనుంచి, చనిపోయేవరకు మనం బ్రతకటానికి కావలసిన అన్ని అవసరాలను తీరుస్తుంది. మనని కన్న బిడ్డల్లా కాపాడుతుంది. ఈ రోజు మనము వాడే ప్రతి వస్తువు కూడా భూమినుంచి వచ్చినవే. ఈ భూమి మీద మనుషులుగా మనకి ఎంత హక్కు వున్నదో, ఇతర జీవరాశి కూడా అంతే హక్కు వుంది. అయితే అభివృద్ధి ముసుగులో, మనం మన భూతల్లిని కాలుష్యంతో నాశనం చేస్తున్నాం. ఇతర జీవరాశికి మనుగడ లేకుండా చేస్తున్నాం. కాని, దీనివల్ల మనకి మాత్రం ఎటువంటి సమస్యా లేదని మనం భ్రమపడుతున్నాం. అయితే, మన అత్యాసే ఈ రోజు మానవ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తోంది. మనం చేస్తున్న ఈ అభివృద్ధి వల్ల రోజు రోజుకి బూమిపై వేడి పెరుగుతోంది. మంచు కొండలు కరుగుతున్నాయి. సముద్రాలు పొంగుతున్నాయి. కొన్నిచోట్ల కోస్తా ప్రాంత గ్రామాలు సముద్రంలో కలిసిపోతున్నాయి. అడవులు తరిగి, వర్షాలు పడక, నదులు ఎండిపోతున్నాయి. భూగర్భ జలం అడుగంటి పోతోంది. భూమి పైన వేడితో వాతావరణం వింత వింతగా మారుతోంది. ఐతే వరదలు, కాకపోతే కరువులు. ఒక పక్క రసాయన వ్యవసాయంతో విషతుల్యమైన ఆహారం తిని ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఇంకొకపక్క వాతావరణ మార్పులతో అసలు ఆహారమే దొరుకుతుందో లేదో అనే పరిస్థితి. ఇలాగే కొనసాగితే ఇంకొక పది సంవత్సరాల్లో అసలు మనిషి ఈ భూమి మీద బ్రతుకగలడా లేదా అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఇప్పటికైనా మనం మేల్కొని ఈ పరిస్థితి నుంచి బయటపడే ప్రయత్నం చెయ్యాలి. మన భూమితల్లిని కాపాడుకునే దిశగా అడుగు వెయ్యాలి. భూమిపైన వేడిని తగ్గించి, కాలుష్యం చెయ్యని ప్రత్యామ్నాయాలను పాటించాలి. ఈ ప్రత్యామ్నాయాలను ప్రజల ముందుకు తీసుకురావాలంటే మార్చి 8, 9, 10వ తేదీల్లో సొంపేట, జింకు భద్రగ్రామాల సరిహద్దులలో, "భూమి తల్లి పండుగ" పేరుతో మూడురోజుల బహిరంగ ప్రదర్శన చేస్తున్నాము. ఈ ప్రదర్శనలో, భూమిని కాపాడుకునే వ్యవసాయ విధానాలు, గాలి, నీరు, వాతావరణం కాలుష్యం కాకుండా వుండేటటువంటి చేనేత వస్త్రాల, చేతి వృత్తుల ప్రదర్శన, ప్రకృతి సిద్ధమైన వ్యవసాయం, జీవన విధానాల గురించి పుస్తకాలూ, సౌర విద్యుత్తు, బయోగ్యాస్ వాడకం, ప్రకృతి సిద్ధ వైద్యం, మొదలైన అన్ని విషయాల గురించి ప్రదర్శన వుంటుంది. కొన్ని వందల రకాల దేశవాలీ వడ్లు, చిరుధాన్యాలు, కూరగాయలు మరియు పండ్ల విత్తనాల ప్రదర్శన వుంటుంది. ఈ విత్తనాలను సేకరించి, ప్రకృతి సిద్ధమైన వ్యవసాయం చేస్తున్న రైతులు వారి అనుభవాలను పంచుకుంటారు. అంతేకాక, భూమిని కాపాడుకునే మంచి జీవన విధానాలపై పరిశోధన చేసిన శాస్త్రవేత్తల ప్రసంగాలు, జానపద కళల ప్రదర్శన వుంటాయి. రసాయనాలు లేకుండా పండించిన పంటలతో, చిరు ధాన్యాలతో చేసిన రుచికరమైన ఆరోగ్యకరమైన వంటకాలు దొరుకుతాయి.

కాబట్టి ముఖ్యముగా రైతులు, విద్యార్థులు, విద్యాధికులు, స్త్రీలు, పిల్లలు అందరు ఈ భూతల్లి పండుగలో పాల్గొని, మన ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడుకొనే విధానాలు తెలుసుకుంటారని కోరుతున్నాం. మన కుటుంబాలను ఎలా కాపాడుకోవాలో, ఈ కాలుష్య జీవితం నుంచి ఎలా బయటపడాలో తద్వారా సంపూర్ణ ఆరోగ్యం ఎలా పొందాలో ఎవరికీ వారు ఆలోచించాలి. మనమందరమూ ఆ దిశలో ఆలోచించి, ఆచరించిన నాడు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలము. ప్రతిమనిషి తనంత తాను మారినప్పుడు ప్రకృతి కూడా శాంతించి ఎటువంటి విపత్తులు లేకుండా మనని కాపాడుతుంది.

**- పర్యావరణ పరిరక్షణ సంఘం, ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక, తీరప్రాంత మత్స్యకార ఐక్య వేదిక.**

# విజయవంతమైన ముంబాయి 2 రోజుల లోకవిద్య సదస్సు

దేశంలోని వివిధ ప్రాంతాల్లో లోకవిద్యాదరుల సమాజ స్థాపనకై పనిచేస్తున్న కార్యకర్తలు, పాత్రికేయులు, శ్రేయోభిలాషులు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఢిల్లీ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి 40 మంది ప్రతినిధులు హాజరయి రెండురోజుల పాటు వివిధ అంశాలపై చర్చించారు.

ప్రస్తుత అభివృద్ధి నమూనా పట్ల సమగ్ర అవగాహన పై చర్చించుతూ సునీల్ సహ్రస బుద్దే ఈనాడు లోకవిద్యా సమాజం అంటే రైతులు, ఆదివాసీలు, తోపుడుబండ్లవారు, చిన్న వ్యాపారస్తులు, మహిళలు మొ॥వారికి వేతనాలపై పనిచేసే కూలీలుగా మార్చే యాంత్రిక జీవన విధానాన్ని నెలకొల్పుతూ, సామాజిక ఆస్తులకు బదులు వ్యక్తిగత ఆస్తులు పెంచుకోవడం, మానవత్వపు విలువల స్థానే లాభా పేక్ష మాత్రమే కలిగిన ప్రస్తుత అభివృద్ధి నమూనాలో వ్యక్తికి, వ్యక్తిత్వానికి అభివృద్ధిలో భాగస్తులుగా పనిచేస్తూ ఆనందించే విధానాలకు బదులు యాంత్రికంగా ముడిపదార్థం వలే ఎటువంటి గుర్తింపు లేని వ్యక్తుల ద్వారా ఉత్పత్తి చేసే విధానాన్ని నిరసించడంలోనే నూతన సమాజ ఆవిష్కరణ జరుగుతుందని విశ్లేషించారు. ప్రస్తుత అభివృద్ధి నమూనాతో తాత్కాలికంగా వడంబడికలు చేసుకునే పద్ధతి మానేసి సమూలంగా మార్చే నూతన విధాన ఆవిష్కరణానికి నిరంతర ఉద్యమం చేయవల్సిన ఆవశ్యకతను వివరించారు.

అబిజిత్‌మిత్రా మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పేరుతో కొత్త అభివృద్ధి నమూనాలో చోటు కోసం ప్రయత్నించే పద్ధతిని మాని నిజమైన ప్రజాస్వామ్యంకోసం కొత్త అభివృద్ధి నమూనాలో మానవునికి లభించే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను మాత్రమే ప్రజాస్వామ్యంగా నిరంతరం ప్రచారం చేయాల్సిన ఆవశ్యకతను చెప్పడం జరిగింది.

మనదేశంలో ప్రస్తుతం సహజ వనరుల దోపిడి, ఉత్పత్తిలో అదనపు విలువను వ్యక్తి స్వాధీనం ద్వారా శ్రమదోపిడి వాతావరణ సమతుల్యతను దెబ్బతీసే ఉత్పత్తి పద్ధతి ద్వారా వాతావరణ దోపిడి ఒకటేమిటి ప్రస్తుత ఉత్పత్తి వినిమయ పద్ధతుల్లో సర్వం దోపిడికి గురవుతున్నాయని దీనిలో భాగంగానే మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని, అత్యాచారాలు ఆపడానికి కఠిన శిక్షలను ప్రోత్సహించడం ద్వారా ఈ కఠిన శిక్షలు ఉద్యమ కారుల మీద మాత్రమే ఉపయోగించే ప్రమాదముందని డా॥ క్రిష్ణరాజులు వివరించారు.

భారతీయులందరూ ప్రకృతితో సంబంధించిన ఉగాది, దీపావళి, సంక్రాతి మొదలైన మానవత్వపు విలువలతో కూడిన పండగల స్థానే కొత్తగా "తండ్రులదినం", "తల్లులదినం", "ప్రేమికుల దినం", "సోదరుల దినం", "భార్యలదినం" మొదలైన పాశ్చాత్య నాగరికతలో విశృంఖలంగా సాగడానికి కారణం మానవ సంబంధాలు ఈ అభివృద్ధి నమూనాలో పూర్తిగా మునిగిపోవడమే కారణమని పొ॥ సురేష్ విశ్లేషిస్తూ దీనికి సమానత, సమన్వత, సమతుల్యత, సమతతో కూడిన సంపూర్ణ స్వాతంత్ర్యమే మార్గమని దీనికి దోహదపరచని రాజ్యాన్ని, రాజ్యాంగాన్ని, రాజకీయ ప్రతినిధులను పూర్తిగా వ్యతిరేకించాల్సిన అవసరాన్ని చెప్పారు.

మానవుడు-ప్రకృతి, మానవ ప్రకృతి సంబంధాలు, మానవ సంబంధాలు అన్నీ మానవత్వం ప్రతిష్టించే కార్యక్రమమే లోకవిద్యగా నిర్వచించారు.

భూమిమీద ఉత్పత్తి చేసే హక్కు, వ్యక్తుల మధ్య ఉన్నట్లు కనబడినప్పటికి దాన్ని అభివృద్ధి పరచే కార్యక్రమంలో సమాజ హితాన్ని కోరుకునే విధానాన్ని మాత్రమే రాజకీయాలంటారని వ్యక్తుల కోసం భూమిని, వ్యక్తులను, వాతావరణాన్ని దోచుకోవడాన్ని రాజకీయాలనే కన్నా, దొంగల రాజ్యస్థాపనగా గుర్తించాలని దిలీప్‌బాయి చెప్పారు.

ప్రస్తుత అభివృద్ధి నమూనాలో పారిశ్రామిక అవసరాల కోసం అడవులను, 6 లైన్ల రోడ్లు, పెద్ద రిజర్వాయర్లు, ప్రత్యేక ఆర్థిక మండలాల కోసం పంటపొలాలను లాగేసుకొనే ప్రస్తుత విధానాన్ని సంపూర్ణంగా వ్యతిరేకించాలని అవదేష్ కుమార్ అన్నారు.

మర్యాదగా సాటి మానవులతో ఉండే పద్ధతిని నాగరికత అంటారు. నాగరిక సమాజం కోసం సమాజ నిర్మాణాన్ని రాజకీయాలంటారు. మానవ సంబంధాల కోసం రాజ్యాంగాన్ని రాసుకుంటారు, దీని ద్వారా చేసే శాసనాలన్నీ ఏ మానవుడికి కష్టం కలిగించకుండా వుండే ప్రభుత్వాన్ని మాత్రమే స్థాపించడంలో స్వాతంత్ర్యం వుందని గాంధీజీ ఆనాడే చెప్పారు. మానవ సంబంధాలను మరచిపోయి కొద్దిమంది అందరిని దోచుకునే రాజ్యాధికారం తద్వారా చట్టబద్ధంగా శాసనాలు అమలుచేస్తూ, వ్యక్తిగత ఆస్తుల పెంపుదల కోసం సాంకేతికత, పరిశోధనాలకు చట్టబద్ధత కూరుస్తూ చేసే చట్టాలకు గాంధీజీ ఊహించిన స్వాతంత్ర్యాన్ని వినాశనం చేయడానికే పనికోస్తోందని సురేంద్రన్ వాపోయారు.

నేడు ప్రజాపంపిణీ వ్యవస్థ, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లాంటి పథకాలను సక్రమంగా అమలుచేయాలని, చేసే ఆందోళనలు తాత్కాలిక ఉపశమనానికి మాత్రమే పనికొస్తాయని విచ్చలవిడిగా అవినీతిని ప్రశ్నించడానికి మాత్రమే పనికొస్తాయని, సమూల మార్పుల కోసం లోకవిద్య జనాందోళన కార్యక్రమాలు దీనితో మిళితం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్ళాల్సిందిగా సింగ్రోలి ప్రాంత ఉద్యమకారుడు రవిశేఖర్ వివరించారు. తరువాత మాట్లాడిన చిత్రా సహస్రబుద్దే ఇది ఒక వర్గానికి దోచుకోవడానికి సేవచేసే రాజకీయ అధికారం కోసం తాపత్రయ పడే రాజకీయ పార్టీ కాదని లోకవిద్య జ్ఞానంతో సమాజంలో అందరికి సమగ్ర అభివృద్ధికోసం రాజకీయాధికారం ఆవశ్యకతను వివరించే ఆలోచనా పద్ధతని హిందీలో ప్రచురించే లోక జన పంచాయిత్ సంచికలో దీని విస్తృత ప్రచారం గూర్చి వివరించారు.

ప్రొపెసర్ అబిజిత్ మిత్రా మాట్లాడుతూ జ్ఞానంపై చర్చించాలని, సమాజ హితాన్ని కోరే జ్ఞానానికి తోడ్పడాలని వ్యక్తిగత పేరు ప్రతిష్టల కోసం ప్రతిచర్యగా ఆలోచించరాదని మేధావులకు విజ్ఞప్తి చేసారు.

ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ప్రతీ ఆందోళనకు ముగింపు వుండదని తాత్కాలిక విరామాలు ఉంటాయని లోకజనాందోళన నిరంతర ఉద్యమమని ఆచార్య గిరిష్‌సహస్రబుద్దే చెప్పారు. లోకవిద్యను అజ్ఞానం అనే ముద్రవేసి వెనుకబడిన తరగతివారని, దళితులని అలా పిలిపించుకోవడంలో ప్రభుత్వ ఉద్యోగాలలో మరింత రాయితీలొస్తాయని ప్రభుత్వం లోకవిద్యాధరులలో భ్రమలు కల్పిస్తోంది. బాల్యం నుంచి యవ్వనంలో ప్రవేశించే ప్రతీ వ్యక్తి తల్లిదండ్రుల నుంచి, సమాజం నుంచి ఏదో ఒక విద్యలో జ్ఞానం సంపాదిస్తున్నారని వారి జ్ఞానానికి సంబంధించిన రంగంలో ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం కనీసవేతనం చెల్లించి ఉపాధి కల్పించాలని ఈ దేశ ప్రజలను కూలీలుగా మార్చే సంస్కృతి తిరస్కరించాలని మహిళలకు స్వావలంబన, స్వాభిమానం, సాధికారం చేకూరడంతో పాటు అత్యాచారాలనుండి సమాజం విముక్తి అవుతుందని శ్రీమతి చిత్రా సహ్రస్రబుద్దే విశ్లేషించారు.

పారిశ్రామికాభివృద్ధి పేరుతో వేల కిలో మీటర్ల అటవీప్రాంతాన్ని నిత్యం ధ్వంసం చేస్తూ పారిశ్రామిక వేత్తల దనదాహన్ని తీరుస్తూ గిరిజనులను నిర్వాసితులను చేస్తున్నారని లక్షల సం॥ల నుంచి మనకు కావాల్సిన లోహాలన్నింటిని సమకూర్చే గిరిజనులు రాజ్యహింసకు గురౌతున్నారని దానిలో భాగంగానే స్త్రీలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని శ్రీమతి ఏక్తా (మధ్యప్రదేశ్) విశ్లేషించారు.

వాతావరణ కాలుష్యాన్ని పెంచే ఈ అభివృద్ధి వ్లల ప్రపంచమే ప్రమాదపుటంచులకు చేరిందని జ్ఞానం అంటే ప్రకృతితో పాటు స్థానికంగా జీవిస్తూ ఉత్పత్తులు చేస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడానికి స్థానిక సంతలను ఏర్పాటు చేసి వృత్తికారులు, రైతులు, ఆదివాసీలు, మహిళలు మొ॥ వారంతా తమ ఉత్పత్తులను అమ్ముకోవడం సమాజమంతా తమ అవసరాలను తీర్చుకోవడం వల్ల మాత్రమే లోకవిద్యాదర సమాజం నిర్మాణం జరుగుతుందని పొ॥ సంజీవ్, మధ్యప్రదేశ్, దిలీప్ వారణాసి జిల్లా రైతు నాయకుడు విశ్లేషించారు. సూపర్ బజార్‌ల స్టానే స్థానిక సంతల ద్వారానే చిన్న వ్యాపారులు, తోపుడు బండ్ల వారివద్ద వస్తువులు కొనడం మూలాన కొద్దిమంది దగ్గరే డబ్బులు పోగుపడే పెట్టుబడిదారీ విధానంను అంతం చేయవచ్చని శ్రీమతి ప్రేమలతా, వారణాసి, రవిశేఖర్, సింగ్రౌలి విశ్లేషించారు.

నేడు సమాజంలో హరికథలు, బుర్రకథలు, నాటికలు ద్వారా ప్రచారంచేసే మానవత్వపు విలువలను మంటకలుపుతూ మానవులందరిని ఉత్పత్తిలో భాగంగా ముడిపదార్థంగా చూపించే మీడియా, టి.వి., సినిమాలు మహిళలను కించపరుస్తూ భారతీయ సంస్కృతిని నాశనం చేస్తున్నాయని సత్యశోధన, ధర్మస్థాపన, ప్రజాస్వామ్యం మానవత్వపు విలువలతో ఉండే గ్రామీణ ఆటపాటలలో లోకవిద్య దాగుందని ప్రొ॥ సురేష్, బెంగుళూర్ విశ్లేషించారు.

సమాజ సామూహిక జ్ఞానం ద్వారానే కొత్త విషయాలు కనుగొనడం జరుగుతుందని ఆజ్ఞానాన్ని నాది అనే ఒక భావనను కాపీ రైట్ అనే చట్టం ద్వారా ప్రవేశపెట్టి వ్యక్తిగత లభాలకు ఉపయోగించుకోవడం లోకవిద్య తిరస్కరిస్తుందని జ్ఞానం ఏ ఒక్కరిసొత్తుకాదని ముంబాయి కళల కళాశాల నుండి ప్రొ॥ రాజకుమారి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నుండి నారాయణరావు, యం. మోహనరావు సదస్సులో పాల్గొని ప్రసంగించారు.

తమిళనాడులోని ఒక గ్రామానికి సంబంధించిన ద్రౌపది పండగమీద తీసిన లఘు చలనచిత్రాన్ని మొదట, రెండు భాగాలను రెండు రోజులు సాయంత్రం ప్రదర్శించారు. రామాయణం, భారతాల్లోని సత్యసందత, ధర్మ నిబద్ధత, స్త్రీ స్వాతంత్ర్యం మానవ విలువలు దర్శ స్థాపనకై వీరమరణం ప్రతిబింబిస్తూ సాగిన ప్రదర్శన ఆహుతులందర్నీ ఆకట్టుకుంది.

ఆర్థికంగా బలహీనులుగా ఉన్న లోకవిద్యాదరుల సమాజాన్ని నిర్మించడానికి లోకవిద్య నిర్మూలనలో నష్టపోతున్న రైతులు, వృత్తికారులు, తోపుడుబండ్ల వ్యాపారులు, గిరిజనులు, మహిళలు తమ సమాజ స్థాపనలో తమ వంతు శారీరక, మానసిక, ఆర్థిక వసతుల ఏర్పాట్లలో ముందుకు సాగిన రోజే ప్రస్తుత దోపిడి సమాజం నాశనమవడానికి దోవతీస్తుందని సమావేశ తీర్మానంతో రెండు రోజులు సభలు ముగిసాయి.

**- ముంబాయి ప్రతినిధి**

Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Hyderabad - 500 060.
Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, Hyderabad-500 060.

# ہندوستان کی عوام اور اسکی گربت – حصہ 7

ہندوستان کی عوام اسلئے گریب ہے کیونکہ انکے لیڈروں میں کیی کسم کی گربت دیکھنے میں آتی ہے

جیسے کہ امان کی گربت ؛ دماگی سوچ کی گربت ؛ انسانیت کی گربت ؛ فرض کی گربت وگیرہ وگیرہ. یہ لیڈر لوگ انتخابات کے باد آسانی سے بھلا دیتے ہیں کہ جس عوام نےانھے انتخابات میں جیت دلائی انکی اور انکا کچھ فرض بنتا ہے. اسکا سبسے اہل وجہ یہ ہے کی یہ اپنے وجود پے نہیں بلکہ پارٹی کے نام پے جیت حاصل کرتے ہیں. حلقہ۔انتخاب میں لاکھوں کی تعداد میں ووٹر پایے جاتے ہیں لیکن انکا انسے کونی وابستہ نہیں ہوتا ؛ اسلئے انسے کونی لگاؤ بہ نہیں ہوتا. پارٹی کے پیسے سے یہ جیسے تیسے چناو تو جیت لیتے ہیں لیکن پیسا کونی بھی مفت میں تو نہیں دیتا!

اور پیسا تو پنجیپٹھی لگاتے ہیں، اور انہیں اپنا پیسا وصول تو کرنا ہی ہے. ایسا ممکن ہو اسکے لئے ہے چُوک ویوستھا وجود میں ہیں. آپکو معلوم ہوگا کہ ہر سال وزیر-امالیات بجٹ سنسد میں پیش کرنے سے پہلے دیش کے بڑے بڑے صنعتکاروں سے باہمی عمل کرتے ہیں اور اس بات چیت کا موضوع انسے انکی زرورتے پوچھنا ہوتا ہے؛ یہ اسلئے کیونکہ جو دھن راشی انہونے انتخابات میں لگاییٔ تھی یا پھر آنے والے چناو میں لگاےگے اسکی پرتی ہونے کے لئے بجٹ میں کچھ ایسی شولیتے پابند کی جانے جسے انھ بینتھا منافع ہو. اس سلسلے میں وزیر-ا-ازم بھی بڑے بڑے صنعتکاروں سے بیٹھک کرتے رہتے ہیں. کیا کبھی ایسا ہوا ہے کہ وزیر-امالیات بجٹ سنسد میں پیش کرنے سے پہلے دیش کے کسانو اور کاریگروں سے انکی ضرورتو پے انکے ساتھ بیٹھک ہوی ہو؟ نہیں. یا پھر کبھی ایسا ہوا ہے کی وزیر-امالیات نے بجٹ پیش کرنے سے پہلے منتخب سنسدو کی بیٹھک بلا کر انسے انکے حلقہ۔انتخاب کی عوام کی ضرورتو کے بارے میں پوچھا ہو؟ نہیں. اس حقیقت سے یہی ظاہر ہوتا ہے کہ سرکار کو عوام کی زندگی سے کونی وابستہ نہیں، انکا استمال صرف ووٹ پانے کے لئے کنا ہے.

عوام کی خوشحالی کی ترکیبیں بنانے کے بدلے یہ عوام میں صرف آپسی فوٹ ڈالنے کی ترکیبیں بناتے رہتے ہیں؛ مجحب اور جات-پات کے نام پر. انہونے ہر مذہب کے ٹھیکیداروں کو پال رکھا ہے. ایسے گیر- سماجی

لوگ جو خود کتنے ہی ادھرمی کیوں نہ ہوں لیکن عوام کو اہے دن مذہب کا بھاشن دیتے رہتے ہیں. آج کل ایسے گیر-سماجی لوگوں نے آپسی فساد کو بڑھاوا دینے کے لئے نیے نیے ترکوں کا ازاد کیا ہے. عوام سے مخاطب ہوکر سیدھا سیدھا دوسرے مذہبوں کو سر-ا-ام گالیاں نکلتے ہیں. کانوں ویوستھا کو بھی کام نہیں کرنے دیتے. کونی اگر بد عنوانی کے جرم میں گرفتار ہو تو جات-پات کا مدھا لے آتے ہیں. ہر ایسے ترکے اپناتے ہیں جسسے عوام کا دھیان روزمرہ کے مدھوں سے ہٹ جانے اور وہ سرکار کی سامنے ایک-جوتھ ہوکر اپنے مسلوں کے حل کی مانگ نہ رکھر پائیں. ایک ایسے ڈر اور نفرت کا ماحول پیدا کرتے ہیں جسسے عوام کے اندر کا ایک آپسی اعتماد کم ہوتا جاتا ہے. انکی مچآیی گی خلبلیوں کے باوزود محنت سے روٹی روزی کمانے والا ہر انسان یہ جانتا اور سمجھتا ہے کہ اسے کسی بھی مذہب سے کونی دشمنی نہیں ہے، کیونکہ مذہب کا بیرلئے ہونے وہ کسی سے بھی کسی کسم کا ویپار یا لیں-دیں نہیں کر سکتا. اسلئے خلبلیوں کا اسپے جیادہ دیر تک اثر نہیں رہتا. اسماجی بناوٹ والے مجرم یہ اچھے سے جانتے ہیں اسلئے وقت وقت پر مذہبی یا جاتی فساد کرواتے رہتے ہیں. یہی انکی راج نیتی ہے، یہی انکا مذہب اور یہی انکی گربت.



ముంబాయి సదస్సులో పాల్గొన్న బి. కృష్ణరాజులు, అబిజిత్‌మిశ్రా, ప్రొ॥ సురేష్, చిత్రసహస్రబుద్దే

## 2013-14 కేంద్రబడ్జెట్లో చేనేతకు అన్యాయం

కేంద్ర ప్రభుత్వం 2013-14 సం॥రానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేతకు తీరని అన్యాయం చేసింది. చేనేత అంటేనే భారతీయ సంస్కృతి అని చెప్పే పాలకులు అది చేతలలో వట్టిదేనని బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. చేనేతకు ప్రాణాధారమైన చిలపలనూలు సబ్సిడికోసం 2012-13 బడ్జెట్లో రూ. 350/- కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో రూ. 96.5/- కోట్లు కేటాయించారు. అలానే సంక్షేమ పథకాలను (మహాత్మాగాంధీ బునకర్ భీమా యోజన,హెల్త్ ఇన్సురెన్స్ లాంటివి) 2012-13 సం॥రానికి రూ. 105/- కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో రూ. 65/- కోట్లను కేటాయించారు. అంటే ఇప్పటివరకు ఉన్న సంక్షేమ పథకాలే అరకొరగా ఉన్నాయనుకొంటే ఇకనుంచి సంక్షేమ పథకాలన్ని అందని ద్రాక్షగా ఉంటాయని అర్థం చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా ఉన్న చేనేత రుణ మాఫీ క్రింద రూ. 157/- కోట్లు, సమగ్ర చేనేత అభివృద్ధి పథకం క్రింద రూ. 107/- కోట్లు, వ్యక్తిగత రుణాల క్రింద చేనేత మహిళలకు 6% వడ్డీతో 1.5 లక్షల మందికి మాత్రమే రుణాలను అందజేస్తామని చెప్పారు.

అదే చేనేతకు పోటీగా ఉన్న మరమగ్గాలు ఆధునీకరణకు రూ. 2400/- కోట్లు, జౌళి పరిశ్రమలలో కాలుష్య నియంత్రణకు రూ. 500/- కోట్లు, టెక్స్టైల్ పార్కులకు రూ. 50/- కోట్లు కేటాయించటం ద్వారా యు.పి.ఎ.-2 ప్రభుత్వం చేనేతకు మృత్యుఘంటికలు మోగించిందని అర్థం చేసుకోవాలి.

బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజే అనంతపురం జిల్లా సోమందేపల్లిలో చేనేత కార్మికుడు అప్పులబాధతో ఆత్మహత్య చేసుకోవడం ఆ పరంపరకు నాంది పలకటమేమోనని భవిష్యత్తును అంచనా వేస్తే భయం వేస్తున్నది. కనుక కేంద్ర ప్రభుత్వం నాన్ ప్లానింగ్ క్రింద చేనేత బడ్జెట్‌ను సవరించి జవసత్వాలు కల్పించే విధంగా కేటాయింపులు చేయాలని "రాష్ట్ర చేనేత జన సమాఖ్య" డిమాండ్ చేస్తున్నది.

- కర్ణ హనుమంతరావు

మా సంస్థ గురించి మరియు పాత పత్రికల గురించి చూడవల్సిన
వెబ్ పేజీ : Loka Vidya blogspot vidyaashram
**http : // www.vidyaashram.org/lokavidya_prapancham.html.**
**http : // vidyaashram.org/papers/LJA-Announcement_Telugu.pdf**

**"లోకవిద్య ప్రపంచం" చదవండి, చదివించండి, చందాదారులగా చేరండి. సంవత్సర చందా రూ. 50/-**

దీనిలోని వ్యాసాలు యథాతథంగా ఎవరైనా, ఎక్కడైనా ప్రచురించటానికి హక్కులు అందరివి.

వ్యాసాలు, ఉద్యమ వార్తలు పంపించవలసిన చిరునామా :
**Loka Vidya Prapancham**
**D.No. 10-100, New Gaddiannaram, Hyderabad - 500 060. Ph : 040-24152155**
**e-mail : tnrkoundinyasa@yahoo.com**

**BOOK - POST PRINTED MATTER**
**MARCH - 2013**

**To**

**Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Hyderabad - 500 060.**
**Printed at : M/s Print Point, H.No. 5-14, Opp. Megha Theatre lane, Durganagar, Dilsukhnagar, Hyderabad-500 060.**